Samkshiptha ramayanam

ఓమ్
శ్రీరామాయనమః
శ్రీమద్వాల్మీకి రామాయణము
బాలకాండము
ప్రథమ సర్గః
సంక్షిప్త రామాణము

ఓమ్ తపస్స్వాధ్యాయ నిరతం తపస్వీ వాగ్విదాం వరమ్ |
నారదం పరిపృచ్ఛ వాల్మీకిర్మునిపుంగవమ్ ||

కోన్ అస్మిన్ సాంప్రతం లోకే గుణవాన్ కశ్చ వీర్యవాన్ |
ధర్మజ్ఞశ్చ కృతజ్ఞశ్చ సత్యవాక్యో దృఢవ్రతః ||

చారిత్రేణ చ కో యుక్తః సర్వభూతేషు కో హితః |
విద్వాన్ కః కః సమర్థశ్చ కః ఏక ప్రియదర్శనః ||

ఆత్మవాన్ కో జితక్రోధో ద్యుతిమాన్ కోనసూయకః |
కస్య బిభ్యతి దేవాశ్చ జాతరోషస్య సంయుగే ||

ఏతదిచ్ఛామ్యహం శ్రోతుం పరం కౌతూహలం హి మే |
మహర్షే త్వం సమర్థోసి జ్ఞాతుమేవం విధం నరమ్ ||

శ్రుత్వా చైతత్ త్రిలోకజ్ఞో వాల్మికేర్నారదో వచః |
శ్రూయతామితి చామంత్ర్య ప్రహృష్టో వాక్యమబ్రవీత్ ||

బహవో దుర్లభాశ్చైవ యే త్వయా కీర్తితా గుణాః |
మునే వక్ష్యామ్యహం బుధ్వా తైర్యుక్తః శ్రూయతామ్ నరః ||

ఇక్ష్వాకువంశప్రభవో రామో నామ జనైః శ్రుతః |
నియతాత్మా మహోవీర్యో ద్యుతిమాన్ ధృతిమాన్ వశీ ||

బుద్ధిమాన్ నీతిమాన్ వాగ్మీ శ్రీమాన్ శత్రు నిబర్హణః |
విపులాంసో మహాబాహుః కంబుగ్రీవో మహా హనుః ||

మహోరస్కో మహేష్వాసో గూఢజత్రుఃఅరిందమః |
ఆజానుబాహుఃసుశిరాఃసులలాటఃసువిక్రమః ||

సమఃసమవిభక్తాంగఃస్నిగ్ధవర్ణఃప్రతాపవాన్ |
పీనవక్షా విశాలాక్షో లక్ష్మీవాన్ శుభలక్షణఃః ||

ధర్మజ్ఞఃసత్యసంధశ్చ ప్రజానాంచ హితే రతఃః |
యశస్వీ జ్ఞానసంపన్నఃశుచి ర్వస్యఃసమాధిమాన్ ||

ప్రజాపతిసమఃశ్రీమాన్ ధాతా రిపునిషూదనఃః |
రక్షితా జీవలోకస్య ధర్మస్య పరిరక్షితా ||

రక్షితా స్వస్య ధర్మస్య స్వజనస్య చ రక్షితా |
వేద వేదాంగ తత్వజ్ఞో ధనుర్వేదే చ నిష్ఠితఃః ||

సర్వ శాస్త్రార్థతత్వజ్ఞఃస్మృతిమాన్ ప్రతిభానవాన్ |
సర్వలోకప్రియఃసాధుఃఅదీనాత్మా విచక్షణఃః ||

సర్వదాభిగతఃసద్భిఃసముద్ర ఇవ సిందుభిఃః |
ఆర్యఃసర్వసమశ్చైవ సదైవ ప్రియదర్శనఃః ||

స చ సర్వ గుణోపేతఃకౌసల్యానందవర్ధనఃః |
సముద్ర ఇవ గాంభీర్యే ధైర్యేన హిమవానివ ||

విష్ణునా సదృశో వీర్యే సోమవత్ ప్రియదర్శనఃః |
కాలాగ్ని సదృశఃక్రోధే క్షమయా పృథివీ సమఃః ||
ధనదేన సమస్త్యాగ్రే సత్యే ధర్మ ఇవాపరఃః ||

తమేవం గుణసంపన్నం రామం సత్య పరాక్రమం |
జ్యేష్ఠఃశ్రేష్ఠగుణైర్యుక్తం ప్రియం దశరథస్సుతమ్ ||

ప్రకృతీనాం హితైర్యుక్తం ప్రకృతి ప్రియకామ్యయా |
యౌవరాజ్యేన సంయోక్తుం ఇచ్ఛత్ ప్రీత్యా మహీపతిఃః ||

తస్యాభిషేక సంభారాన్ దృష్ట్వా భార్యా అధ కైకేయీ |
పూర్వం దత్తవరా దేవీ వరం ఏనమ్ అయాచత |
వివాసనంచ రామస్య భరతస్యాభిషేచనమ్ ||

స సత్యవచానాద్రాజా ధర్మ పాశేన సంయుతః |
వివాసయామాస సుతం రామం దశరథః ప్రియమ్ ||

స జగామ వనం వీరః ప్రతిజ్ఞాం అనుపాలయన్ |
పితుర్వచన నిర్దేశాత్ కైకేయ్యాః ప్రియకారణాత్ ||

తం వ్రజంతం ప్రియో భ్రాతా లక్ష్మణోనుజగామ హ|
స్నేహాద్వియసంపన్నః సుమిత్రానందవర్ధనః ||
భ్రాతరం దయితో భ్రాతుః సౌభ్రాత్ర మనుదర్శయన్ |||

రామస్య దయితా భార్యా నిత్యం ప్రాణ సమాహితా |
జనకస్య కులే జాతా దేవమాయేవ నిర్మితా ||

సర్వ లక్షణ సంపన్నా నారీణాం ఉత్తమావధుః |
సీతా అపి అనుగతా రామం శశినం రోహిణీ యథా ||

పౌరై రనుగతో దూరం పిత్రా దశరథేన చ ||
శృంగిబేరపురే సూతం గంగాకూలే వ్యసర్జయత్ |
గుహామాసాద్య ధర్మాత్మా నిషాదాధిపతిం ప్రియమ్||

గుహేన సహితో రామో లక్ష్మనేన చ సీతయా |
తే వనేన వనం గత్వా నదీ స్తీర్త్వా బహూదకాః ||

చిత్రకూట మనుప్రాప్య భరధ్వాజస్య శాసనాత్ |
రమ్యమావసథం కృత్వా రమమాణా వనే త్రయః ||
దేవ గంధర్వ సంకాశాః తత్ర తే న్యవసన్ సుఖమ్ |||

చిత్రకూటం గతే రామే పుత్రశోకాతురస్తదా |
రాజా దశరథః స్వర్గం జగామ విలపన్ సుతమ్ ||

మృతేతు తస్మిన్ భరతో వసిష్ఠప్రముఖైర్ద్విజైః |
నియుజ్యమానో రాజ్యాయ నైచ్ఛద్రాజ్యం మహాబలః ||

స జగామ వనం వీరో రామపాద ప్రసాదకః |

గత్వా తు సుమహాత్మానం రామం సత్య పరాక్రమమ్ |
అయాచత్ భ్రాత్రం రామం ఆర్య భావ పురస్కృతః ||
త్వమేవ రాజా ధర్మజ్ఞ ఇతి రామం వచో అబ్రవీత్ |||

రామోపి పరమోదారః సుముఖః సుమహాయశాః |
న చైచ్ఛత్ పితురాదేశాత్ రాజ్యం రామో మహాబలః ||

పాదుకే చాస్య రాజ్యాయ న్యాసం దత్వా పునః పునః |
నివర్తయామాస తతో భరతం భరతాగ్రజః ||

స కామం ఆనవాప్యైవ రామపాదవుపస్పృశన్ |
నందిగ్రామే కరోత్ రాజ్యం రామాగమన కాంక్షయా ||

గతేతు భరతే శ్రీమాన్ సత్యసంధో జితేంద్రియః |

రామస్తు పునరాలక్ష్య నాగరస్య జనస్య చ |
తత్రాగమనమేకాగ్రో దండకాన్ ప్రవివేశ హ ||

ప్రవిశ్య తు మహారణ్యం రామో రాజీవ లోచనః |
విరాథం రాక్షసం హత్వా శరభంగం దదర్స హ ||
సు తీక్ష్ణం చాప్యగస్త్యంచ ఆగస్త్య భ్రాతరమ్ తథా |||

అగస్త్యవచనాచ్చైవ జగ్రాహ ఐంద్రం శరాసనమ్ |
ఖడ్గం చ పరమ ప్రీతః తూణీచాక్షయసాయకౌ ||

వసతస్తస్య రామస్య వనే వనచరైః సహ |
ఋషయో అభ్యాగమన్ సర్వే వధాయ సు రరక్షసామ్ ||

స తేషాం ప్రతిశుశ్రావ రాక్షసానాం తథా వనే |

ప్రతిజ్ఞాతశ్చ రామేణ వధః సంయతి రక్షసాం |
ఋషిణామగ్నికల్పానాం దండకారణ్య వాసినామ్ ||

తేన తత్రైవ వసతా జనస్థాన నివాసినీ |
విరూపితా శూర్పణఖా రాక్షసీ కామరూపిణీ ||

తతః శూర్పణఖావాక్యాదుద్యుక్తాన్ సర్వ రాక్షసాన్ |
ఖరం త్రిశిరసం చైవ దూషణం చైవ రాక్షసమ్ ||
నిజఘాన రణే రామః తేషాం చైవ పదానుగాన్ |||

వనే తస్మిన్ నివసతా జనస్థాననివాసినామ్ |
రక్షసామ్ నిహతాన్యాసన్ సహస్రాణి చతుర్దశ ||

తతో జ్ఞాతివధం శ్రుత్వా రావణః క్రోధమూర్చితః |
సహాయం వరయామాస మారీచం నామ రాక్షసమ్ ||

వార్యమాణస్సుబహుశో మారీచేన స రావణః |
న విరోధో బలవతా క్షమో రావణ తేన తే ||

అనాదృత్య తు తద్వాక్యం రావణః కాలచోదితః |
జగామ సహ మారీచః తస్య ఆశ్రమపదం తదా ||

తేన మాయావినా దూరం అపవాహ్య నృపాత్మజౌ |
జహార భార్యాం రామస్య గృధ్రం హత్వా జటాయుషమ్ ||

గృధ్రం చ నిహతం దృష్ట్వా హృతాం శ్రుత్వా చ మైథిలీమ్ |
రాఘవః శోక సంతప్తో విలలాపాకులేంద్రియః ||

తత స్తేనైవ శోకేన గృధ్రం దగ్ధ్వా జటాయుషమ్ |

మార్గమాణో వనే సీతాం రాక్షసం సందదర్శ హ |
కబంధం నామ రూపేణ వికృతం ఘోర దర్శనమ్ ||
తం నిహత్య మహాబాహుః దదాహ స్వర్గతశ్చ సః |||

స చాస్య కథయామాస శబరీం ధర్మ చారిణీమ్ |
శ్రమణీం ధర్మనిపుణాం అభిగచ్ఛేతి రాఘవ ||

సోభ్యగచ్ఛన్మహాతేజాః శబరీమ్ శత్రుసూదనః |
శబర్యా పూజితః సమ్యగ్రామో దశరథాత్మజః ||

పంపాతీరే హనుమతా సంగతో వానరేణ హ |
హనుమాద్వచనాచ్చైవ సుగ్రీవేణ సమాగతః ||

సుగ్రీవాయ చ తత్సర్వం శంసద్రామో మహాబలః |
ఆదితస్తద్ యథావృత్తం సీతాశ్చ విశేషతః ||

సుగ్రీవశ్చాపి తత్సర్వం శ్రుత్వా రామస్య వానరః |
చకార సఖ్యం రామేణ ప్రీతశ్చైవాగ్ని సాక్షికమ్ ||

తతో వానర రాజేన వైరామ కథనం ప్రతి |
రామాయావేదితం సర్వం ప్రణయాద్దుఃఖతేన చ ||

ప్రతిజ్ఞాతం చ రామేణ తథా వాలి వథం ప్రతి|
వాలినశ్చ బలం తత్ర కథయామాస వానరః ||

సుగ్రీవ శ్శంకితశ్చాసీ న్నిత్యం వీర్యేణ రాఘవే |
రాఘవప్రత్యయార్ధం తు దుందుభేః కాయ ముత్తమమ్ |
దర్శయామస సుగ్రీవో మహాపర్వత సన్నిభమ్ ||

ఉత్స్మయిత్వా మహాబాహుః ప్రేక్ష్య చాస్థి మహాబలః |
పాదాంగుష్ఠేన చిక్షేప సంపూర్ణం దశ యోజనమ్ ||

బిభేద చ పునస్తాలాన్ సప్తైకేన మహేషుణా |
గిరిం రసాతలం చైవ జనయన్ ప్రత్యయం తదా ||

తతః ప్రీతిమనాస్తేన విశ్వస్తః స మహాకపిః |
కిష్కింధాం రామసహితో జగామ చ గుహాం తథా ||

తతో గర్జత్ హరివరం సుగ్రీవో హేమ పింగళః |
తేన నాదేన మహతా నిర్జగామ హరీశ్వరః ||

అనుమాన్య తదా తారాం సుగ్రీవేణ సమాగతః |
నిజఘాన చ తత్రైనం శరేణైకేన రాఘవః ||

తతః సుగ్రీవ వచనాత్ హత్వా వాలినమాహవే |
సుగ్రీవమేవ తద్రాజ్యే రాఘవః ప్రత్య పాదయత్ ||

స చ సర్వాన్ సమానీయ వానరాన్ వానరర్షభః |
దిశః ప్రస్థాపయామాస దిదృక్షుర్ జనకాత్మజామ్||

తతో గృధ్రస్య వచనాత్ సంపాతేర్హనుమాన్ బలీ |
శతయోజన విస్తీర్ణం పుప్లువే లవణార్ణవమ్ ||

తత్ర లంకాం సమాసాద్య పురీం రావణపాలితామ్ |
దదర్శ సీతాం ధ్యాయంతీం అశోకవనికాం గతామ్ ||

నివేదయిత్వా అభిజ్ఞానం ప్రవృతిం చ నివేద్య చ |
సమాశ్వాస్య చ వైదేహీం మర్దయామాస తోరణమ్ ||

పంచ సేనాగ్రగాన్ హత్వా సప్తమంత్రి సుతానపి |
శూరమక్షం చ నిష్పిష్య గ్రహణం సముపాగమత్ ||

అస్త్రేణోన్ముక్తం ఆత్మానం జ్ఞాత్వా పైతామహాద్వరాత్ |
మర్షయన్ రాక్షసాన్ వీరో యంత్రిణస్తాన్ యదృచ్ఛయా ||

తతో దగ్ధ్వా పురీం లంకాం ఋతే సీతాం చ మైథిలీమ్ |
రామాయ ప్రియమాఖ్యాతుం పునరాయాన్మహాకపిః ||
సో భిగమ్య మహాత్మానం కృత్వా రామం ప్రదక్షిణమ్ |
న్యవేదయదమేయాత్మా దృష్టా సీతేతి తత్వతః ||

తతః సుగ్రీవసహితో గత్వా తీరం మహదధేః |
సముద్రం క్షోభయామాస శరైరాదిత్యసన్నిభైః ||

దర్శయామాస చ ఆత్మానం సముద్రః సరితాం పతిః |
సముద్రవచనాచ్చైవ నళం సేతుమకారయత్ ||

తేన గత్వా పురీం లంకాం హత్వా రావణ మాహవే |
రామస్సీతామనుప్రాప్య పరాం వ్రీడాముపాగమత్ ||

తామువాచ తతో రామః పరుషం జనసంసది |
అమృష్యమాణా సా సీతా వివేశ జ్వలనం సతీ ||

తతో అగ్నివచనాత్ సీతాం జ్ఞాత్వా విగత కల్మషామ్ |
బభౌ రామః సంప్రహృష్టః పూజితః సర్వ దైవతైః ||

కర్మణా తేన మహతా త్రైలోక్యం స చరాచరమ్ |
స దేవర్షిగణం తుష్టం రాఘవస్య మహాత్మనః ||

అభిషిచ్య చ లంకాయాం రాక్షసేంద్రమ్ విభీషణమ్ |
కృతకృత్యస్తదా రామో విజ్వరః ప్రముమోద హ ||

దేవతాభ్యో వరం ప్రాప్య సముత్థాప్య చ వానరాన్ |
అయోధ్యాం ప్రస్థితో రామః పుష్పకేణ సుహృద్వృతః ||

భరద్వాజాశ్రమం గత్వా రామః సత్య పరాక్రమః |
భరతస్యాంతికం రామో హనూమంతం వ్యసర్జయత్ ||

పునరాఖ్యాయికాం జల్పన్ సుగ్రీవసహితశ్చ సః |
పుష్పకం తత్ సమారుహ్య నందిగ్రామం యయౌ తథా ||

నందిగ్రామే జటాం హిత్వా భ్రాతృభిః సహితో అనఘుః |
రామః సీతా మనుప్రాప్య రాజ్యం పునరవాస్తవాన్ ||

ప్రహృష్టోముదితో లోకః తుష్టః పుష్టః సుధార్మికః |
నిరామయో హ్యరోగిశ్చ దుర్భిక్షభయవర్జితః ||

న పుత్రమరణం కించిత్ ద్రక్ష్యంతి పురుషాః క్వచిత్ |
నార్యశ్చా అవిధవా నిత్యం భవిష్యంతి పతివ్రతాః ||

న చాగ్నిజం భయం కించిత్ నాప్సు మజ్జంతి జంతవః |
న వాతజం భయం కించిత్ నాపి జ్వరకృతం తథా ||
న చాపి క్షుద్భయం తత్ర న తస్కర భయమ్ తథా |||

నగరాణీ చ రాష్ట్రాణి ధన ధాన్య యుతానిచ |
నిత్యం ప్రముదితాః సర్వే యథా కృతయుగే తథా ||

అశ్వమేధశతైరిష్ట్వా తథా బహుసువర్ణకైః |
గవాం కోట్యయుతం దత్వా విద్వభ్యో విధిపుర్వకమ్ |
అసంఖ్యేయం ధనం దత్వా బ్రాహ్మణేభ్యో మహాయశాః ||

రాజవంశాన్ శతగుణాన్ స్థాపయిష్యతి రాఘవః |
చాతుర్వర్ణ్యం చ లోకే అస్మిన్ స్వే స్వే ధర్మే నియోక్ష్యతి ||

దశవర్ష సహస్రాణి దశవర్ష శతాని చ |
రామోరాజ్యముపాసిత్వా బ్రహ్మలోకం ప్రయాస్యతి ||

ఇదం పవిత్రం పాపఘ్నం పుణ్యం వేదైశ్చ సమ్మితమ్ |
యః పఠేద్రామచరితం సర్వపాపైః ప్రముచ్యతే ||

ఏతదాఖ్యానసమాయుష్యం పఠన్ రామాయణం నరః |
సపుత్రపౌత్రః సగణః ప్రేత్య స్వర్గే మహీయతే ||

పఠన్ ద్విజో వాగృషభత్వమీయాత్
స్యాత్ క్షత్రియో భూమిపతిత్వమీయాత్ |
వణిగ్జనః పణ్యఫలత్వమీయాత్
జనశ్చ శూద్రో అపి మహత్వమీయాత్ ||

ఇత్యార్షే శ్రీమద్రామాయణే
వాల్మీకియే ఆది కావ్యే బాల కాండే
ప్రధమసర్గః
సమాప్తము ||

|| ఓమ్ తత్ సత్ ||

Sreerama Jananam

బాలకాండ
పదునెనిమిదవ సర్గము
(శ్రీరామ జననం)

నిర్వృత్తే తు క్రతౌ తస్మిన్ హయమేధే మహాత్మనః|
ప్రతిగృహ్యా సురా భాగాన్ ప్రతిజగ్ముః యథాగతమ్ ||

తా|| మహాత్ముడైన దశరథ మహారాజు ప్రారంభించిన అశ్వమేధ పుత్రకామేష్టి క్రతువులు ముగిసినవి . దేవతలు అందరూ తమతమ హవిర్భాగములు స్వీకరించి స్వస్థానములకు చేరిరి.

సమాప్త దీక్షా నియమః పత్నీగణ సమన్వితః |
ప్రవివేశ పురీం రాజా సభృత్యబలవాహనః ||

తా|| యజ్ఞదీక్షానియమములు పూర్తికాగానే సేవకులు సైనికులు వాహనములు వెంటరాగా రాజు రాణులతో గూడి పురమున ప్రవేశించెను.

యథార్హాం పూజితస్తేన రాజ్ఞా వై పృథివీశ్వరాః |
ముదితాః ప్రయయుర్దేశాన్ ప్రణమ్య మునిపుంగవమ్ ||
శ్రీమతాం గచ్ఛతాం తేషాం స్వపురాణి పురాత్తతః |
బలాని రాజ్ఞాం శుభ్రాణి ప్రహృష్టాని చకాశిరే ||

తా|| యజ్ఞమునకు విచ్చేసిన దేశాధిపతులందరినీ వారి వారి యోగ్యతలనుసరించి సమ్మానించెను. వారును మిక్కిలి సంతోషించి మునిపుంగవుడైన వశిష్ఠమహర్షి కి నమస్కరించి తమతమ దేశములకు బయలు దేరిరి. తమ నగరములకు పోవుచున్న ఆ శ్రీమంతులైన రాజులయొక్క సైనికులు దశరథుడు ఇచ్చిన వస్త్రాభరణముల తో సంతసించినవారై చక్కగా భాసిల్లిరి.

గతేషు పృథివీశేషు రాజా దశరథస్తదా |
ప్రవివేశ పురీం శ్రీమాన్ పురస్కృత్య ద్విజోత్తమాన్ ||

తా|| రాజులందరూ వెళ్ళిన పిమ్మట శుభలక్షణసంపన్నుడైన దశరథుడు వశిష్ఠాది మహర్షులు ముందునకు సాగిపోవుచుండగా పురమున ప్రవేశించెను.

శాంతయా ప్రయయౌ సార్ధం ఋష్యశృంగస్సపూజితః |
అన్వీయమానో రాజ్ఞాథ సానుయాత్రేణ ధీమతా ||

తా|| నగరప్రవేశానంతరము దశరథుడు ఋష్యశృంగుని సాదరముగా పూజించెను. పిమ్మట ఆ మహర్షి తన భార్యయైన శాంతతో గూడి ప్రయాణమయ్యెను . ధీశాలిఅయిన రోమాపాదుడు ఆయనను సపరివారముగా అనుసరించెను. వాఱినందరిని దశరథుడు కొంతదూరము అనుసరించి వీడ్కొలిపెను.

ఏవం విసృజ్య తాన్ సర్వాన్ రాజా సంపూర్ణమానసః |
ఉవాస సుఖితస్తత్ర పుత్రోత్పత్తిం విచింతయన్ ||

తా|| దశరథ మహారాజు వచ్చినవారందరికి వీడ్కొలిపి మిక్కిలి ఆనందించెను.. అనంతరము పుత్రప్రాప్తిని గూర్చి ఆలోచించుచూ హాయిగా నివశింపసాగెను.

తతో యజ్ఞే సమాప్తేతు ఋతూనాం షట్ సమత్యయుః |
తతశ్చ ద్వాదశే మాసే చైత్రే నావమికే తిథౌ |
నక్షత్రేఽదితి దైవత్యే స్వోచ్చసంస్థేషు పంచసు |
గ్రహేషు కర్కటే లగ్నే వాక్పతివిందునా సహ ||
ప్రోద్యమానే జగన్నాథం సర్వలోక నమస్కృతమ్ |
కౌసల్యాజనయద్రామం సర్వలక్షణ సంయుతమ్ ||

తా|| యజ్ఞము ముగిసిన పిమ్మట ఆరు ఋతువులు గడిచెను. పిమ్మట పండ్రెండవ మాసమున చైత్రశుద్ధ నవమి నాడు పునర్వసు నాలుగవ పాదమున కర్కాటక లగ్నమున కౌసల్యాదేవిగర్భములో శ్రీరామచంద్ర ప్రభువు జన్మించెను. సూర్యుడు ,అంగారకుడు, గురుడు, శుక్రుడు, శని ఐదు గ్రహములు తమ ఉచ్చస్థానములోఅనగా మేష, మకర, కర్కాటక, మీన, తులా రాసులయందు ఉండిరి. కర్కాటక రాశియందు గురుచంద్రులు కలిసి ఉండిరి. బుధాదిత్యులు మేషమునందు ఉండిరి. కౌసల్యాదేవి కి శ్రీరామచంద్రుడు జన్మించెను .ఆయన జగన్నాధుడును అన్ని లోకములచే నమస్కరింపబడువాడును, సర్వశుభలక్ష సంపన్నుడును మహాభాగ్యశాలియూ విష్ణ్వంశసంభూతుడును ఇక్ష్వాకువంశవర్ధనుడు .

విష్ణోరర్ధమ్ మహాభాగం పుత్రం ఇక్ష్వాకు వర్ధనమ్ |
లోహితాక్షం మహాబాహుం రక్తోష్ఠం దుందుభిస్వనమ్||
కౌశల్యా శుశుభే తేన పుత్రేణామిత తేజసా |
యథా వరేన దేవానాం అదితిర్వజ్రపాణీనా ||

ఇక్ష్వాకు కుల నందనుడు, విష్ణువులో సగ భాగమైనవాడు, లోహితాక్షుడు మహాబాహువులు గలవాడు, ఎఱ్ఱని కళ్ళు గలవాడు దుందుభివంటి స్వరము గలవాడు. ఆ అమిత తేజస్సుగల పుత్త్రునితో కౌసల్యదేవి,

దేవతలలో శ్రేష్ఠుడు వజ్రాయుధము ధరించువాడైన ఇంద్రుని పుత్త్రునిగా పొందిన అదితి వలే ఏంతో శోభించెను.

భరతోనామ కైకేయ్యాం జజ్ఞే సత్యపరాక్రమః |
సాక్షా ద్విష్ణోశ్చతుర్థాంశః సర్వైః సముదితో గుణైః ||
అథ లక్ష్మణశతృఘ్నౌ సుమిత్రాఽజనయత్ సుతౌ |
వీరౌ సర్వాస్త్రకుశలౌ విష్ణోరర్థసమన్వితౌ ||

తా|| సత్యపరాక్రమములు గలవాడు , సాక్షాత్ విష్ణువుయొక్క చతుర్థాంశముఅయిన వాడు సర్వగుణ సంపన్నుడు అగు భరతుడనువాడు కైకేయికి జన్మించెను. అప్పుడు వీరులు అన్ని శస్త్రాస్త్రములలో కుశలురు విష్ణ్వంశలతో కూడినవారు అగు లక్ష్మణ శతృఘ్నులు సుమిత్రాదేవి కి జన్మించిరి.

పుష్యే జాతస్తు భరతో మీనలగ్నే ప్రసన్నధీః |
సార్పే జాతౌ తు సౌమిత్రీ కులీరేఽభ్యుదితే రవౌ |
రాజ్ఞః పుత్త్రా మహాత్మనః చత్వారో జజ్ఞిరే పృథక్ ||
గుణవంతో అనురూపాశ్చ రుచ్యా ప్రోష్ఠపదోపమాః |
జగుః కలం చ గంధర్వా ననృతుశ్చాప్సరోగణాః |
దేవ దుందుభయో నేదుః పుష్పవృష్టిశ్చ ఖాచ్చ్యుతా ||

తా|| భరతుడు పుష్యమి నక్షత్రయుక్త మీనలగ్నమందు అన్మించుటవలన ప్రసన్న మనస్సు గలవాడయ్యెను. లక్ష్మణ శతృఘ్నులు ఆశ్లేషా నక్షత్రయుక్త కర్కాటక లగ్నమందు రవి ఉచ్చరాశిలో ఉన్నప్పుడు జన్మించిరి. ఆ రాజుకి గుణవంతులు తగినరూపముగలవారు అగు మహాత్ములగు నలుగురుపుత్రుల జననము విడివిడిగా ఆయెను. అప్పుడు గంధర్వులు మధురముగా గానము చేసిరి. అప్సరస గణములు నాట్యము చేసిరి. దేవ దుందుభులు మ్రోగెను. ఆకాశమునుండి పుష్పవృష్టి కురిసెను.

ఉత్సవశ్చ మహానాసీత్ అయోధ్యాయాం జనాకులః |
రథ్యాశ్చ జనసంబాధా నటనర్తక సంకులాః |
గాయనైశ్చ విరావిణ్యో నాదనైశ్చ తథా అపరైః ||
ప్రదేయాంశ్చ దదౌ రాజా సూతమాగధవందినామ్ |
బ్రాహ్మణేభ్యో దదౌ విత్తం గోధనాని సహస్రశః ||

తా|| అయోధ్యానగరములో జనులందరితో మహోత్సవములు జరిగినవి. రాజవీధులన్నియూ కోలాహలముతో నటనర్తకుల సంకులముతో గానవాద్య గోష్ఠులతో వందిమాగధుల స్తోత్రపాఠములతో

ప్రతిధ్వనించెను. ఆ (దశరథ) మహారాజు వందిమాగధులకు పౌరాణికులకు పారితోషకములనిచ్చెను. బ్రాహ్మణులకు వేలకొలదీ గోధనములను దానము చేసెను.

అతీత్యైకాదశాహం తు నామకర్మ తథా అకరోత్ |
జ్యేష్ఠం రామం మహాత్మానం భరతం కైకయీసుతమ్ ||
సౌమిత్రిం లక్ష్మణమితి శత్రుఘ్నం అపరం తథా |
వసిష్ఠః పరమప్రీతో నామాని కృతవాంస్తదా ||

తా||పుత్త్రులుజన్మించిన పదనొకండు దినముల పిమ్మట దశరథుడు వారికి నామకరణ కర్మ చేసెను. వశిష్ఠ మహాముని పరమ ప్రీతితో మహాత్ముడగు జ్యేష్ఠకుమారునకు 'రాముడు' అనియూ , కైకేయీ పుత్త్రునకు భరతుడనియూ, సుమిత్రానందనులకు లక్ష్మణుడు శత్రుఘ్నుడు అనియూ నామకరణము చేసెను.

బ్రాహ్మణాన్ భోజయామాస పౌరాన్ జానపదానపి |
అదదాత్ బ్రాహ్మణానాం చ రత్నౌఘమ్ అమితం బహు |
తేషాం జన్మక్రియాదీని సర్వకర్మాణ్యకారయత్ ||

తా|| రాజు బ్రాహ్మణులకూ, పురజనులకూ , గ్రామవాసులకూ భోజనములు పెట్టెను. బ్రాహ్మణులకు బహువిధములగు రత్నములను బహుకరించెను. పిమ్మట ఆ కుమారులకు జన్మక్రియకు సంబంధించిన సర్వకార్యములను జరిపించెను.

తేషాం కేతు రివ జ్యేష్ఠో రామో రతికరః పితుః |
బభూవ భూయో భూతానాం స్వయంభూరివ సమ్మతః ||
సర్వే వేదవిదః శూరాః సర్వే లోకహితే రతాః |
సర్వే జ్ఞానోపసంపన్నాః సర్వే సముదితా గుణైః ||

తా|| వారిలో జ్యేష్ఠుడైన ధ్వజపతాకమువంటి రాముడు తండ్రికి మిక్కిలి సంతోషముగూర్చుచుండెను. సమస్త ప్రాణులకూ స్వయంభూవలె ఎంతయూ ప్రేమపాత్రుడయ్యెను. ఆ రాజకుమారులందరూ అన్ని వేదములనూ అభ్యశించిరి. వారు శూరులు . ఎల్లప్పుడు ప్రజలహితమునందే ఆశక్తి గలవారు. జ్ఞాన సంపన్నులు. సకల సద్గుణ సంపన్నులు.

తేషామపి మహాతేజా రామస్సత్యపరాక్రమః |
ఇష్టః సర్వస్య లోకస్య శశాంక ఇవ నిర్మలః ||
గజస్కంధే అశ్వపృష్టే చ రథ చర్యాసు సమ్మతః |
ధనుర్వేదేచ నిరతః పితృశుశ్రూషేణ రతః ||

తా|| వారిలో గూడా రాముడు సత్యపరాక్రమములు గలవాడు. లోకములో వున్న అందరికి ప్రియపాత్రుడు. చంద్రునివలె నిర్మలము గా ఉండువాడు. గజారోహణ అశ్వారోహణ రధారోహణ చర్యలలో కుశలుడు. ధనుర్విద్యలో కుశలుడు . పితృసేవలో నిమగ్నుడైయుండెడివాడు.

బాల్యాత్ ప్రభృతి సుస్నిగ్ధో లక్ష్మణో లక్ష్మివర్ధనః |
రామస్య లోకరామస్య భ్రాతుర్జ్యేష్ఠస్య నిత్యశః ||
సర్వప్రియకర్తస్య రామస్యాపి శరీరతః |
లక్ష్మణో లక్ష్మిసంపన్నో బహిః ప్రాణ ఇవాపరః ||

తా|| బాల్యమునుంచియూ లోకాభిరాముడైన పెద్ద అన్నగారగు రామునియందు భక్తి తత్పరుడు. తనసుఖములను మరచి రామునకు అన్నివిధములుగా ప్రియముగూర్చువాడు. అతడు రామునకు బహిః ప్రాణము.

న చ తేన వినా నిద్రాం లభతే పురుషోత్తమః |
మృష్టమన్న ముపానీతమ్ అశ్నాతి న చ తం వినా ||
యదా హి హయమారూఢో మృగయాం యాతి రాఘవః |
తదైనం పృష్టతోఽన్వేతి స ధనుః పరిపాలయన్ ||
భరతస్యాపి శతృఘ్నో లక్ష్మణావరజో హి సః |
ప్రాణైః ప్రియతరో నిత్యం తస్య చాసీత్ తథా ప్రియః ||

తా|| పురుషోత్తముడైన ఆ రాముడు లక్ష్మణుడు తనచెంత లేనిచో నిద్రపోయెడివాడివాడు కాడు, వచ్చిన మృష్టాన్నములను తీసుకొనెడివాడు కాడు. రాముడు అశ్వమునెక్కి వేటాడు నపుడు లక్ష్మణుడు ధనస్సు చేబూని వెంట నడిచెడివాడు. లక్ష్మణునకు తమ్ముడైన శతృఘ్నుడు అతని వలే సేవాస్వభావము కలవాడు అతడు భరతునకు ప్రాణముకన్న ప్రియమైనవాడు. అట్లే శతృఘ్నుడును భరతునిపై ప్రేమకలవాడు.

స చతుర్భిర్మహాభాగైః పుత్రైః దశరథః ప్రియైః |
బభూవ పరమప్రీతో దేవైరివపితామహః ||
తే యదా జ్ఞానసంపన్నాః సర్వే సముదితాగుణైః |
హ్రీమంతః కీర్తిమంతశ్చ సర్వజ్ఞా దీర్ఘదర్శినః ||
తేషామేవం ప్రభవాణామ్ సర్వేషాం దీప్తతేజసామ్ |
పితా దశరథో హృష్టో బ్రహ్మలోకాధిపో యథా ||

తా|| ఆ సర్వలక్షణసంపన్నులగు ఆ నలుగురు ప్రియమైన పుత్త్రులతో దశరథమహారాజు దేవలతో గూడిన బ్రహ్మదేవునివలె పరమానంద భరితుడాయెను. ఆ నలుగురూ జ్ఞానసంపన్నులు, సద్గుణసంపన్నులూ , లౌకిక ప్రజ్ఞానిధులు, కీర్తిమంతులు , సర్వజ్ఞులు, దూరదృష్టిగలవారు. ఇట్లు ప్రతిభాశాలురూ తేజోమూర్తులైన తనకుమారులను జూచి లోకాధిపతియగు బ్రహ్మవలే ఆనందించెను.

తే చాపి మనుజవ్యాఘ్రా వైదికాధ్యయనే రతాః |
పితృశుశ్రూషణరతా ధనుర్వేదేచ నిష్ఠితాః ||
అథ రాజా దశరథః తేషాం దారక్రియాం ప్రతి |
చింతయామాస ధర్మాత్మా సోపాధ్యాయః సబాంధవః ||
తస్య చింతయమానస్య మంత్రిమధ్యే మహాత్మనః |
అభ్యాగచ్ఛన్ మహాతేజా విశ్వామిత్రోమహామునిః ||

తా|| ఆ పురుషశ్రేష్ఠులైన (మనుజవ్యాఘ్రులైన) రాజకుమారులు వేదవేదాంగముల ఆధ్యయనములో నిరతులు. పితృ సేవలో నిరతులు. ధనుర్విద్యలో నిష్ఠగలవారు. అప్పుడు ఆ రాజు కుమారుల వివాహ ప్రయత్నములతో గురువులతో బాంధవులతో అలోచించసాగెను. అ మహాత్ముడగు దశరథమహారాజు మంత్రులతో ఆలోచించుచుండగా మహాతేజోమయుడైన విశ్వామిత్రమహర్షి అచటికి వచ్చెను.

స రాజ్ఞా దర్శనాకాంక్షీ ద్వారాధ్యక్షాన్ ఉవాచ హ |
శీఘ్రమాఖ్యాత మాం ప్రాప్తం కౌశికం గాధినస్సుతమ్ ||
తత్ శ్రుత్వా వచనం త్రాసాత్ రాజ్ఞో వేశ్మ ప్రదుద్రువుః |
సంభ్రాంత మనసః సర్వే తేన వాక్యేన చోదితాః ||
తే గత్వా రాజభవనం విశ్వామిత్రం ఋషిం తదా |
ప్రాప్తమావేదయామాసుః నృపాయైక్ష్వాకవే తదా ||

తా|| రాజదర్శనాకాంక్షతో ఆ ముని ద్వారపాలకులతో ఇట్లు చెప్పెను. ' నేను గాధిరాజు కుమారుడను. కుశికుని వంశమువాడను. నాపేరు విశ్వామిత్రుడు. శీఘ్రముగా నారాకను తెలుపుడు' అని. ఆ మాటలను విని సంభ్రాంత మనస్సులతో కలవరపడి ద్వారపాలకులు రాజభవనము వద్దకు వెళ్ళిరి. వారు రాజభవనము చేరి విశ్వామిత్రుని రాకగురించి ఆ మహరాజుకి నివేదించిరి.

తేషాం తద్వచనం శ్రుత్వా స పురోధాః సమాహితః |
ప్రత్యుజ్జగామ తం హృష్టో బ్రహ్మణమివ వాసవః ||
తం దృష్ట్వా జ్వలితం దీప్యా తాపసం సంశితవ్రతమ్ |
ప్రహృష్టవదనో రాజా తతోఽర్ఘ్యం ఉపహారయత్ ||

స రాజ్ఞః ప్రతిగృహ్యార్ఘ్యం శాస్త్ర దృష్టేన కర్మణా |
కుశలం చావ్యయం చైవ పర్య పృచ్ఛన్ నరాధిపమ్ ||

తా|| ఆ వచనములను విని సంతోషముతో పురోహితులను వెంట తీసుకొని బ్రహ్మకడకు ఇంద్రునివలె వెళ్ళెను. అమితమైన తేజస్సుతో వెలుగుచున్న ఆ మహర్షిని చూచి దశరథ మహారాజు మిక్కిలి సంతోషించెను. ఆ రాజు అప్పుడు అర్ఘ్యపాద్యములను సమర్పించెను.ఆ మహర్షి రాజు సమర్పించిన అర్ఘ్యపాద్యములను ప్రతిగ్రహించి పిమ్మట అ రాజుతో కుశలప్రశ్నలు గావించెను.

పురేకోశే జనపదే బాంధవేషు సుహృత్సు చ |
కుశలం కౌశికో రాజ్ఞః పర్యపృచ్ఛత్ సుధార్మికః ||
అపి తే సన్నతాః సర్వే సామంతా రిపవో జితాః |
దైవం చ మానుషం చాపి కర్మ తే సాధ్వనుష్ఠితమ్ ||

తా|| 'ఓ రాజా నీ ధనాగారము , దేశము , బంధుమిత్రులు కుశలమేగదా' అని ధార్మికోత్తముడైన ఆ మహర్షి రాజుని అడిగెను.' ఇంకనూ 'సామంతరాజులు అదుపులో ఉన్నారా? శతృవులందరినీ జయించితివా? యజ్ఞాదిదైవకార్యములు , అతిథి సత్కారములు చక్కగా సాగుచున్నవి కదా?' అని అడిగెను.

వసిష్ఠం చ సమాగమ్య కుశలం మునిపుంగవః |
ఋషీంశ్చాన్యాన్ యథా న్యాయం మహాభాగానువాచ హ ||
తే సర్వే హృష్టమనసః తస్య రాజ్ఞో నివేశనమ్ |
వివిశుః పూజితాస్తత్ర నిషేదుశ్చ యథార్హతః ||

తా|| పిమ్మట ఆ మునీశ్వరుడు వశిష్ఠుని సమీపించి ఆయనతో కుశలప్రశ్నలు గావించెను. అదే విధముగా ఇతర ఋషులతో యథావిధిగా యథోచితముగా అ మహాముని పరామర్శించెను. ఆ విధముగా గౌరవింపబడినవారై వారందరూ మిక్కిలి సంతసించిరి. పిమ్మట తమతమ యోగ్యతల ప్రకారము అశీనులైరి.

అథ హృష్టమనా రాజా విశ్వామిత్రం మహామునిమ్ |
ఉవాచ పరమోదారో హృష్టస్తమభిపూజయన్ ||
యథా అమృతస్య సంప్రాప్తిః యథా వర్షమనూదకే |
యథా సదృశదారేషు పుత్రజన్మాఽప్రజస్య చ ||
ప్రణష్టస్య యథా లాభో యథా హర్షో మహోదయే |
తథైవాగమనం మన్యే స్వాగతం తే మహామునే ||

తా|| అప్పుడు ఉదారస్వభావముగల దశరథమహారాజు సంతోషముతో పూజించుచూ విశ్వామిత్రునితో ఇట్లనెను. 'ఓ మహర్షీ అమృతము లభించినటులనూ , నీళ్ళు లేని చోట వర్షము కురిసినట్లునూ, సంతానములేనివానికి ధర్మపత్నియందు పుత్త్రులు కలిగినట్లునూ, నష్టపోయినవానికి నిధులు లభించినట్లునూ , మహోత్సవములతో సంతోషము కలిగినటుల మీ రాక మాకు మహదానందము కలిగించినది మీకు స్వాగతము'.

కం చ తే పరమం కామం కరోమి కిము హర్షితః |
పాత్రభూతోఽసి మే బ్రహ్మన్ దిష్ట్యా ప్రాప్తోఽసి కౌశిక ||
అద్య మే సఫలం జన్మ జీవితంచ సుజీవితమ్ |
పూర్వం రాజర్షి శబ్దేన తపసా ద్యోతిత ప్రభః ||
బ్రహ్మర్షిత్వ మనుప్రాప్తః పూజ్యోఽసి బహుధా మయా |
త దద్భుత మిదం బ్రహ్మన్ పవిత్రం పరమం మమ ||
శుభక్షేత్రగతశ్చాహం తవ సందర్శనాత్ ప్రభో |
బ్రూహి యత్ ప్రార్థితం తుభ్యం కార్యమాగమనం ప్రతి ||
ఇచ్ఛామ్యనుగృహీతోఽహం త్వదర్థపరివృద్ధయే |

తా|| 'ఓ ధర్మాత్మా మీ అభీష్టమేమి ?మేము ఏమి చేయవలెను ? మీరు అన్నివిధములుగా పాత్రులు. మీ రాక మా అదృష్టము. ఈ దినము నా జన్మ సఫలమైనది, నా జీవితము చరితార్థమైనది. పూర్వము రాజర్షి గా వాసిగాంచితిరి. అనంతరము బ్రహ్మర్షిత్వము పొందిరి. కనుక మీరు మాకు చాలాపూజ్యులు. ఓ బ్రహ్మర్షీ మీరాక అద్భుతమైనది. మీరాక వలన మాగృహము పావకమైనది. మీరు ఏ కార్యనిమిత్తము వచ్చిరో తెలుపుడు. మీకార్యము నెరవేర్చుటకు సిద్ధముగా ఉన్నాను' అని.

కార్యస్య న విమర్శం చ గంతుమర్హసి కౌశిక |
కర్తాచాహమశేషేణ దైవతం హి భవాన్ హి మమ ||
మమచాయమనుప్రాప్తో మహానభ్యుదయో ద్విజ |
తవాగమనజః కృత్స్నో ధర్మశ్చానుత్తమో మమ ||

తా||' ఓ కౌశికా! కార్యవిషయమున సందేహము వలదు. మీరు దైవ సమానులు. శేషములేకుండా కార్యము చేసెదను. ఓ బ్రహ్మర్షీ! మీ రాకవలన నేను ఆచరించిన సమస్త ధర్మములూ ఫలించినవి'.

ఇతి హృదయసుఖం నిశమ్య వాక్యం
శ్రుతిసుఖమాత్మవతా వినీతముక్తమ్ |
ప్రథితగుణయశా గుణైర్విశిష్టః
పరమఋషిః పరమం జగామ హర్షమ్ ||

తా|| అట్లు హృదయమునకు సంతోషమిచ్చు వాక్యములను విని ఉత్తమోత్తమమైన గుణములతో ప్రఖ్యాతికెక్కినవాడును శమదమాది విశిష్ఠగుణ సంపన్నుడును అయిన విశ్వామిత్రమహర్షి పరమానంద భరితుడాయెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే
బాలకాండే అష్టాదశస్సర్గః ||
సమాప్తం ||

|| *om tat sat* ||

Seetha Rama Kalyanam

బాలకాండ
త్రిసప్తతితమస్సర్గః
(సీతా రామ కల్యాణము)

యస్మింస్తు దివసే రాజా చక్రే గోదాన ముత్తమమ్|
తస్మింస్తు దివసే శూరో యుధాజిత్ సముపేయవాన్ ||

స|| యస్మిన్ దివసే రాజా ఉత్తమమ్ గోదానం చక్రే తస్మిన్ దివసే శూరః యుధాజిత్ సముపేయవాన్ ||

త|| ఉత్తమమైన గోదానము చేసిన దినమే శూరుడైన యుధాజిత్తు అచటికి వచ్చెను.

పుత్త్రః కేకేయరాజస్య సాక్షాత్ భరతమాతులః|
దృష్ట్వా పృష్ట్వా తు కుశలంరాజానం ఇదమబ్రవీత్||

స|| (సః) కేకేయరాజస్య పుత్త్రః | సాక్షాత్ భరతస్య మాతులః | రాజానం దృష్ట్వా కుశలం పృష్ట్వా తు ఇదం అబ్రవీత్ ||

తా|| అతడు కేకేయరాజపుత్త్రుడు. సాక్షాత్తు భరతుని మేమమామ . రాజుని చూచి కుశలములు అడిగి ఇట్లు పలికెను.

కేకాయాధిపతీ రాజా స్నేహాత్ కుశలమబ్రవీత్ |
యేషాం కుశలకామోఽ సి తేషాం సంప్రత్యనామయమ్ ||

స|| హే రాజా ! కేకాయాధిపతీ స్నేహాత్ కుశలం అబ్రవీత్ |యేషాం కుశలకామఃఅసి తేషాం సంప్రత్య నామయమ్ ||

తా|| ఓ రాజా ! కేకాయాధిపతి మీ కుశలములగురించి అడిగెను. ఏవరి కుశలములపై మీకు ప్రేమో వారందరూ కుశలమే ||

స్వస్రీయం మమ రాజేంద్ర ద్రష్టుకామో మహీపతిః |
తదర్థముపయాతో ఽహమ్ అయోధ్యాం రఘునందన ||

స|| హే రఘునందన ! హే రాజేంద్ర ! మమ స్వస్రీయం ద్రష్టుకామః | అహం తదర్థం అయోధ్యాయాం ఉపయాతః ||

తా|| ఓ రఘునందన ఓ రాజేంద్ర ! నా మేనల్లుడుని చూడకోరితిని .అందుకు అయోధ్యానగరము పంపబడితిని.

శ్రుత్వా త్వహ మయోధ్యాయాం వివాహార్థం తవాత్మజాన్ |
మిథిలాం ఉపయాతాంస్తు త్వయా తవ మహీపతే |
త్వరయాఽ భ్యుపాయాతోఽ హం ద్రష్టుకామః స్వస్రుతమ్ ||

స|| మహీపతే త్వం అయోధ్యాయామ్ తవ ఆత్మజాన్ వివాహార్థం మిథిలాం ఉపయాతాంస్తు (ఇతి) శ్రుత్వా హే మహీపతే స్వస్రుతమ్ ద్రష్కుకామః అహం త్వరయా అభ్యుపాయాతః ||

తా|| ఓ రాజా మీరు మీపుత్రులవైవాహనిమిత్తమై అయోధ్యానగరము నుంచి మిథిలానగరము వచ్చితిరని విని నామేనల్లుని చూడ కోరికతో నేను త్వరగా ఇచటికి వచ్చితిని.

అథ రాజా దశరథః ప్రియాతిథిముపస్థితమ్ |
దృష్ట్వా పరమ సత్కారైః పూజార్హాం సమపూజయత్ ||

స|| అథ రాజా దశరథః ప్రియ అతిథిం ఉపస్థితం దృష్ట్వా పూజార్హాం(తం) సమపూజయత్ ||

తా|| అప్పుడు దశరథ మహారాజు ఉపస్థితుడైన ప్రియమైన అతిథిని చూచి పూజార్హుడైన అతనిని చక్కగా పూజించెను.

తతస్తాముషితో రాత్రిం సహపుత్రైర్మహాత్మభిః ||

స|| తతః పుత్రైః మహాత్మభిః సః తాం రాత్రిం ఉషితః ||

తా|| పిమ్మట పుత్త్రులు మహాత్ములతో కూడి ఆ రాత్రి సంతోషముతో గడిపెను.

ప్రభాతే పునరుత్థాయ కృత్వా కర్మాణి కర్మవిత్ |
ఋషీం స్తదా పురస్కృత్య యజ్ఞవాటముపాగమత్ ||

స|| (సః) ప్రభాతే పునః ఉత్థాయ కర్మాణి కర్మవిత్ కృత్వా తదా ఋశ్ఃఈం పురస్కృత్య యజ్ఞవాటం ఉపాగమత్ ||

తా|| ప్రభాత సమయమున మళ్ళీ లేచి చేయవలసిన కర్మలను చేసి అప్పుడు ఋషులను తో కలిసి యజ్ఞవాటికకు చేరెను.

యుక్తే ముహూర్తే విజయే సర్వాభరణ భూషితైః |
భాతృభిః సహితో రామః కృతకౌతుక మంగళః ||
వసిష్ఠం పురతః కృత్వా మహర్షీనపరానపి |
పితుః సమీప మాశ్రిత్య తస్థౌ భ్రాతృభిరావృతః|
వసిష్ఠో భగవానేత్య వైదేహీమిదమబ్రవీత్ ||

స|| యుక్తే విజయే ముహూర్తే సర్వాభరణ భూషితైః భాతృభిః సహితః రామః కృతకౌతుక మంగళః వసిష్ఠం అపరాన్ మహర్షీన్ అపి పురతః కృత్వా భ్రాతుభిః ఆవృత్తః పితుః సమీపం ఆశ్రిత్య తస్థౌ | భగవాన్ వసిష్ఠః వైదేహీం ఏత్య ఇదం అబ్రవీత్ ||

తా|| అప్పుడు తగిన శుభమైన ముహూర్తములో సర్వాభరణభూషితుడైన రాముడు సోదరులతో కూడి చేయవలసి మంగళకార్యక్రమములను చేసి వసిష్ఠుడు తదితర ఋషులతో కలిసి తండ్రిని సమీపించి నిలబడెను. అప్పుడు భగవాన్ వసిష్ఠ మహాముని జనకునితో ఇట్లనెను.

రాజా దశరథో రాజన్ కృత కౌతుక మంగళైః |
పుత్రైః నరవరశ్రేష్ఠ దాతారమ్ అభికాంక్షతే ||

స|| హే రాజన్ ! రాజాదశరథః నరవరశ్రేష్ఠ పుత్రైః కృతకౌతుక మంగళైః దాతారం అభికాంక్షతే ||

తా|| "ఓ రాజన్ ! దశరథ మహారాజు నరవరులలో శ్రేష్ఠుడైన తనపుత్రులతో చేయవలిసిన కౌతుక కర్మలను కావించి దాతవైన నీ కొరకు ఎదురుచూచున్నాడు".

దాతృప్రతిగ్రహీతృభ్యాం సర్వార్థాః ప్రభవంతి హి |
స్వధర్మం ప్రతిపద్యస్వ కృత్వా వైవాహ్యముత్తమమ్ ||

స|| దాతృప్రతిగ్రహీతుభ్యాం సర్వ అర్థాః ప్రభవంతి హి | ఉత్తమం వైవాహ్యమ్ కృత్వా స్వధర్మం ప్రతిపద్యస్వ ||

తా|| "దానము ఇచ్చువాడు దానిని పరిగ్రహించువాడు ద్వారానే అన్నికార్యక్రమములు అగును కదా ! ఉత్తమమైన వివాహము జరిపించి నీ ధర్మమును అనుసరించుము".

ఇత్యుక్తః పరమోదారో వసిష్ఠేన మహాత్మనా |
ప్రత్యువాచ మహాతేజా వాక్యం పరమధర్మవిత్ ||

స|| ఇతి పరమ ఉదారః మహాత్మనా వసిష్ఠేన ఉక్తః మహాతేజా (జనకః) పరమధర్మవిత్ వాక్యం ప్రత్యువాచ ||

తా|| అని పరమ ఉదారుడైన మహాత్ముడగు వసిష్ఠుని చే చెప్పబడిన మహాతేజోవంతుడు పరమ ధర్మజ్ఞుడు అయిన జనకుడు ఇట్లు ప్రత్యుత్తరము ఇచ్చెను.

కః స్థితః ప్రతిహారో మే కస్యాజ్ఞా సంప్రతిష్ఠతే |
స్వగృహే క్వ విచారోఽ స్తి యథారాజ్యమిదం తవ ||

స|| మే ప్రతిహారః కః స్థితః | కస్య ఆజ్ఞా సంప్రతిష్ఠతే | స్వగృహే క్వ విచారః యథా ఇదం రాజ్యం తవ అస్తి ||

తా|| ఇది మీ రాజ్యమేనని భావింపుడు . మిమ్ములను అడ్డగించువారు ఏక్కడ ? ఎవరి ఆజ్ఞకు ఎదురు చూచుచున్నారు? స్వగృహమున సంకోచమెందుకు?

కృతకౌతుక సర్వస్వా వేదిమూలముపాగతః |
మమ కన్యా మునిశ్రేష్ఠ దీప్తా వహ్నిరివార్చిషః ||

స|| హే మునిశ్రేష్ఠ ! మమకన్యా దీప్తా వహ్నిః ఇవఅర్చిషః కృతకౌతుకసర్వస్వాం వేదిమూలం ఉపాగతః |

తా|| ఓ మునిశ్రేష్ఠ ! నా పుత్రికలు చేయవలసిన కౌతుక కర్మలను చేసి వెలుగుచున్న అగ్నిజ్వాలలవలె తేజరిల్లుచూ వేదిక కడ ఉన్నారు.

సజ్జో హం త్వత్ప్రతీక్షో స్మి వేద్యామస్యాం ప్రతిష్ఠితః |
అవిఘ్నం కురుతాం రాజా కిమర్థ మవలంబతే ||

స|| అహం సజ్జః అస్యాం వేద్యాం ప్రతిష్ఠితః త్వత్ ప్రతీక్షః అస్మి | రాజా అవిఘ్నం కురుతాం కిమర్థమ్ అవలంబతే ||

తా|| నేను సర్వసన్నధుడనై ఆ వేదిక వద్ద మీ కొఅకు ప్రతీంక్షుచున్నాను. ఓ రాజా విఘ్నము లేకుండా చేయుదురుగాక. జాప్యము చేయవలదు.

తద్వాక్యం జనకేనోక్తం శ్రుత్వా దశరథస్తదా |
ప్రవేశయామాస సుతాన్ సర్వాన్ ఋషిగణానపి ||

స|| తదా దశరథః జనకేన ఉక్తం తత్ వాక్యం శ్రుత్వా సర్వాన్ సుతాన్ ఋషిగణాన్ అపి ప్రవేశయామాస ||

తా|| అప్పుడు దశరథుడు జనకునిచే చెప్పబడిన ఆ మాటలను విని తన పుత్రులందరితో ఋషిగణములతో ప్రవేశించెను.

తతో రాజా విదేహానాం వసిష్ఠమిదమబ్రవీత్ |
కారయస్వ ఋషేసర్వం ఋషిభిః సహ ధార్మిక |
రామస్య లోకరామస్య క్రియాం వైవాహికీం విభో ||

స|| తతః విదేహానాం రాజా వసిష్ఠం ఇదమ్ అబ్రవీత్ | హే ధార్మిక ఋషిభిః సహ లోకరామస్య సర్వం కారయస్వ ! హే విభో రామస్య వైవాహికీం క్రియాం (కారయస్వ!) ||

తా|| అప్పుడు విదేహ రాజు వసిష్ఠునితో ఇట్లనెను. "ఓ ధార్మిక ! ఋషులతో కూడి లోకరాముని సర్వకార్యములు చేయుడు. ఓ విభో ! రామునియొక్క వైవాహిక క్రియను జరిపింపుడు.

తథేత్యుక్త్వాతు జనకం వసిష్ఠో భగవాన్ ఋషిః |
విశ్వామిత్రం పురస్కృత్య శతానందం చ ధార్మికమ్ ||
ప్రపామధ్యేతు విధివత్ వేదిం కృత్వా మహాతపాః |
అలం చకార తాం వేదిమ్ గంధపుష్పైస్సమంతతః ||

స|| జనకం తథాస్తు ఇతి ఉక్త్వాఋషిః భగవాన్ వసిష్ఠః ధార్మికం విశ్వామిత్రం శతానందం పురస్కృత్య ప్రపామధ్యే విధివత్ వేదిం కృత్వా తాం వేదిం గంధపుష్పైః సమంతతః అలం చకార ||

తా|| జనకునితో అట్లేనని చెప్పి ఋషి భగవాన్ వసిష్ఠుడు ధార్మికుడైన విశ్వామిత్రుని తో శతానందునితో కలిసి యథావిధిగా వేదికను మండపు మధ్యలో చేసి ఆ వేదికను గంధపుష్పములతో అలంకరించెను.

సువర్ణపాలికాభిశ్చ భిద్రకుంభైశ్చ సాంకురైః |
అంకురాడ్యైశ్శరావై శ్చ ధూపపాత్రై స్సధూపకైః ||
శంఖపాత్రైః స్రువైః స్రుగ్భిః పాత్రైరర్ఘ్యాభిపూరితైః |
లాజపూర్ణైశ్చ పాత్రీభిః అక్షతైరభిసంస్కృతైః ||

స|| సువర్ణపాలికాభిః స అంకురైః చిద్రకుంభైః అంకురాఢ్యైః శరావైః చ స ధూపక ధూపపాత్రైః చ ||
శంఖపాత్రైః స్రువైః స్రుగ్భిః అర్ఘ్యాభపూరితైః పాత్రైః లాజ పూర్ణైశ్చ పాత్రైః అక్షతైః అభిసంస్కృతైః ||

తా|| ఆ వేదిక సువర్ణ పాత్రలతో , అంకురములతో కూడిన చిల్లులు కల కడవలతోనూ, మొలకులతో ఒప్పుచున్న మూకుళ్ళతో , ధూపముతో కూడిన ధూపపాత్రలతో (నిండియున్నది). శంఖపాత్రలతో స్రుక్కువములతోనూ , అర్ఘ్యజలముతో నిండిన పాత్రలతోనూ పేలాలతో కూడిన పాత్రలతో, అక్షతలతో కూడిన పాత్రలతో (వేదికను సిద్ధము చేసిరి).

దర్భైస్సమైస్సమాస్తీర్య విధివన్మంత్రపూర్వకమ్ ||
అగ్నిమాదాయ వేద్యాం తు విధిమంత్ర పురస్కృతమ్ |
జుహోవాగ్నౌ మహాతేజా వసిష్ఠో భగవాన్ ఋషిః ||

స|| మంత్రపూర్వకం సమైః ధర్భైః విధివత్ సమాస్తీర్య వేద్యాం తు విధిమంత్ర పురస్కృతం అగ్నిం ఆదాయ మహాతేజః భగవాన్ వసిష్ఠః ఋషిః అగ్నౌ జుహోవ ||

స|| మంత్రపూర్వకమైన సమానమైన దర్భలతో విధివశముగా వేదికను అలంకరించి, మంత్రపూర్వకముగా అగ్నిని తీసుకు వచ్చి, మహాతేజోవంతుడైన భగవాన్ వసిష్ఠుడు అగ్నిని వెలిగించెను.

శ్రీ సీతాకల్యాణ మహోత్సవ ఘట్టః

తతస్సీతాం సమానీయ సర్వా భరణ భూషితాం |
సమక్షేమగ్నే సంస్థాప్య రాఘవాభిముఖే తదా |
అబ్రవీజ్జనకో రాజా కౌసల్యా నందవర్ధనమ్ ||

స|| తతః సర్వ ఆభరణ భూషితాం సీతామ్ సమానీయ అగ్నే సమక్షే రాఘవ అభిముఖే సంస్థాప్య తదా రాజా జనకః కౌసల్యా నంద వర్ధనం అబ్రవీత్ ||

తా|| అప్పుడు ఆని ఆభరణములతో అలంకరింపబడిన సీతను తీసుకు వచ్చి అగ్నికి ఏదురుగా , రాముని ఎదురుకుండా కూర్చునబెట్టి ఆ జనక మహారాజు కౌసల్యా నందవర్ధనునితో ఇట్లు పలికెను.

ఇయం సీతా మమసుతా సహధర్మచరీ తవ |
ప్రతీచ్ఛ చైనాం భద్రం తే పాణిం గృహ్ణీష్వ పాణినా ||

స|| ఇయం మమసుతా సీతా తవ సహధర్మచారీ చ ఏనాం ప్రతీచ్ఛ | భద్రం తే | పాణిం పాణినా గృహ్ణీష్వ ||

తా|| నా కుమార్తె యగు ఈ సీత నీ సహధర్మచారిణిగా స్వీకరింపుము . నీకు శుభమగుగాక .(ఆమే) చేతిని (నీ) చేతిలో తీసుకొనుము.

పతివ్రతా మహాభాగా ఛాయేవానుగతా సదా |
ఇత్యుక్త్వా ప్రాక్షిపద్రాజా మంత్రపూతం జలం తదా ||

స|| మహాభాగా పతివ్రతా సదా ఛాయా ఇవ అనుగతా | ఇతి ఉక్త్వా రాజా మంత్రపూతం జలం తదా ప్రాక్షిపత్ |

తా|| "సర్వసౌభాగ్యవతి అయిన పతివ్రత ఎల్లప్పుడు నీకు నీడవలె అనుసరించును" అని పలికి మంత్రపూరితమైన జలమును ప్రక్షాలించెను.

సాధు సాధ్వితి దేవానాం ఋషీణాం వదతాం తదా |
దేవదుందుభి నిర్ఘోషః పుష్పవర్షో మహానభూత్ ||

స|| దేవానాం ఋషీణాం తదా సాధు సాధు ఇతి వదతాం | తదా దేవదుంధుభి నిర్ఘోషః మహాన్ పుష్పవర్షః అభూత్ |

తా|| దేవతలూ ఋషులు అప్పుడు "బాగు బాగు" అని పలికిరి. అప్పుడు దేవదుందుభులు మ్రోగెను. మహత్తరమైన పుష్పవృష్ఠి కురిశెను.

ఏవం దత్వా తదా సీతాం మంత్రోదకపురస్కృతామ్ |
అబ్రవీజ్జనకో రాజా హర్షేణాభి పరిప్లుతః ||

స|| తదా మంత్రోదక పురస్కృతాం సీతాం దత్వా రాజా జనకః హర్షేణ అభిపరిప్లుతః అబ్రవీత్ ||

తా|| అప్పుడు మంత్రోదకములతో సీతను ఇచ్చి జనక మహారాజు హర్షముతో పొంగిపోవుచూ ఇట్లు పలికెను.

లక్ష్మణాగచ్ఛ భద్రంతే ఊర్మిళాం ఉద్యతాం మయా |
ప్రతీచ్ఛ పాణిం గృహ్ణీష్వ మాభూత్ కాలస్య పర్యయః ||

స|| లక్ష్మణా ఆగచ్ఛ | భద్రంతే | మయా ఊర్మిళామ్ ఉద్యతాం ప్రతీచ్ఛ | పాణీం గృహ్ణీష్వ | కాలస్య పర్యయః మాభూత్ |

తా|| "లక్ష్మణా రమ్ము. నీకు శుభమగుగాక. నేను ఊర్మిళను ఇచ్చెదను. స్వీకరించుము . పాణిగ్రహణము చేయుము. ముహూర్తకాలము దాటకుండుగాక".

తమేవ ముక్త్వా జనకో భరతం చాభ్యభాషత |
గృహాణ పాణిం మాండవ్యాః పాణీన రఘునందన ||

స|| తం ఏవం ఉక్త్వా జనకః భరతం చ అభ్యభాషత |హే రఘునందన మాండవ్యాః పాణిం పాణీనా గృహాణ ||

తా||ఇట్లు పలికిన జనకుడు భరతునితో ఇట్లు పలికెను. "ఓ రఘునందన మాండవియొక్క చేయిని పాణిగ్రహణము చేయుము".

శతృఘ్నం చాపి ధర్మాత్మా అబ్రవీజ్జనకేశ్వరః |
శ్రుతకీర్త్యా మహాబాహో పాణిం గృహ్ణీష్వ పాణినా ||

స|| ధర్మాత్మా జనకేశ్వరః శతృఘ్నం చ అపి అబ్రవీత్ | హే మహాబాహో శ్రుతకీర్త్యా పాణిం పాణినా గృహ్ణీష్వ ||

స| ధర్మాత్ముడైన జనకుడు శతృఘ్ననితో ఇట్లు పలికెను. "ఓ మహాబాహో ! శ్రుతకీర్తి చేతిని పాణిగ్రహణము చేయుము ".

సర్వే భవంతః సౌమ్యాశ్చ సర్వే సుచరితవ్రతాః |
పత్నీభిస్సంతు కాకుత్ స్థ మాభూత్ కాలస్య పర్యయః ||

స|| హే కాకుత్స్థ ! భవంతః సర్వే సౌమ్యాః చ సర్వే సుచరితవ్రతాః పత్నీభిః సంతు| కాలయ పర్యయం మాభూత్ ||

తా|| "ఓ కకుత్స్థులారా ! మీరు అందరూ సౌమ్యులు. మీరందరూ మంచి చరిత్రకలవారు. మీభార్యలతో (సుఖముగా) ఉందురుగాక. కాలము అతిక్రమించకూడదు".

జనకస్య వచః శ్రుత్వా పాణీన్ పాణిభిరస్పృశన్ |
చతారస్తే చతసృణామ్ వసిష్ఠస్య మతే స్థితాః ||

స|| జనకస్య వచః శ్రుత్వా తే వసిష్ఠస్య మతే చతారః పాణీన్ చతస్రాణాం పాణిభిః అస్పృసన్ స్థితాః ||

తా|| వసిష్ఠుని మదిలో నున్న అ జనకుని మాటలను విని నలుగురూ నలుగురు పాణిగ్రహణము చేసిరి.

అగ్నిం ప్రదక్షిణీకృత్యా వేదిం రాజానమేవ చ |
ఋషీంశ్చైవ మహాత్మానః స భార్యా రఘుసత్తమాః ||
యథోక్తేన తదా చక్రుర్వివాహమ్ విధిపూర్వకమ్ |

స|| రఘుసత్తమాః స భార్యా అగ్నిం వేదిం రాజానం ఋషీం చ ఏవ ప్రదక్షిణీ కృత్యా తదా విధిపూర్వకమ్ యథోక్తేన వివాహం చక్రుః ||

తా|| ఆ రఘుసత్తములు భార్యలతో కలిసి అగ్నివేదికనూ రాజులనూ ఋషులని ప్రదక్షిణము చేసి విధి పూర్వకముగా వేదములలో చెప్పిన విధముగా వివాహము చేసికొనిరి.

పుష్పవృష్టిర్మహత్యాసీత్ అంతరిక్షాత్ సుభాస్వరా |
దివ్య దుందుభి నిర్ఘోషైః గీతవాదిత్రనిస్వనైః ||
ననృతు శ్చాప్సరస్సంఘా గంధర్వాశ్చ జగుః కలమ్ |
వివాహే రఘుముఖ్యానాం తదద్భుత మదృశ్యత ||

స|| అంతరిక్షాత్ దివ్యదుందుభి నిర్ఘోషైః గీతవాదిత్ర నిస్వనైః సుభాస్వరా మహత్ పుష్పవృష్ఠిః ఆసీత్ | అప్సర సంఘాః చ ననృతు గంధర్వాః చ కలమ్ జగుః | రఘుముఖ్యానాం వివాహే తత్ అద్భుతం అదృశ్యత ||

తా|| అంతరిక్షమునుండి దివ్యదుందుభులు , గీత వాద్యములు మోగుచుండగా వెలుగుచున్న పుషవృష్ఠి కురిశెను. అప్సరసంఘములు నృత్యము చేసిరి. గాంధర్వులు గానము చేసిరి. రఘుముఖ్యుల వివాహము అత్యంత అద్భుతముగా జరిగెను.

ఈదృశే వర్తమానే తు తూర్యోద్ఘుష్టనినాదితే |
త్రిరగ్నిం పరిక్రమ్య ఊహూర్భార్యా మహౌజసః ||

స|| ఈదృశే తూర్యోద్ఘుష్టనినాదితే వర్తమానే తు మహౌజసః ఊహుః భార్యా త్రిరగ్నిం పరిక్రమ్య |

తా|| ఈ విధముగా తూర్యాది వాద్యములు మోగుచుండ తేజోమూర్తులైన ఆ దంపతులు మూడు సార్లు అగ్నికి ప్రదక్షిణము చేసిరి.

అథోపకార్యాం జగ్ముస్తే స భార్యా రఘునందనాః |
రాజాప్యనుయయౌ పశ్యన్ సర్షిసంఘస్సబాంధవః ||

స|| అథ ఉపకార్యం స భార్యా తే రఘునందనాః జగ్ముః | స ఋషిసంఘః స బాంధవః రాజా అపి పశ్యన్ అనుయయౌ |

తా|| పిమ్మట భార్యలతో కలిసి ఆ రఘునందనులు విడిదికి వెళ్ళిరి. ఋషిసంఘములతో బంధువులతో కూడి ఆ రాజు వారిని ఆనందముతో చూచుచూ వారిని అనుసరించెను.

ఇత్యార్షే శ్రీమద్రామాయణే వాల్మీకీయే ఆదికావ్యే త్రిసప్తతితమస్సర్గః ||
సమాప్తం ||

||ఓమ్ తత్ సత్ ||

||Om tat sat ||

Sukha Jeevanamu

బాలకాండ
డెబ్బది ఏడవసర్గ
అంతిమ సర్గ

గతే రామే ప్రశాంతాత్మా రామో దాశరథిర్ధనుః |
వరుణాయ అప్రమేయాయ దదౌ హస్తే స సాయకమ్ ||
అభివాద్య తతో రామో వసిష్ఠప్రముఖాన్ ఋషీన్ |
పితరం విహ్వలమ్ దృష్ట్వా ప్రోవాచ రఘునందనః ||

స|| రామే గతే ప్రశాంతాత్మా దాశరథి రామః అప్రమేయాయ వరుణాయ ధనుః స సాయకమ్ హస్తే దదౌ || తతః రామః వసిష్ఠ ప్రముఖాన్ ఋషీన్ అభివాద్య పితరం విహ్వలం దృష్ట్వా రఘునందనః ప్రోవాచ ||

తా|| పరశురాముడు వెళ్ళిన పిమ్మట దశరథ రాముడు ప్రశాంతమనస్సుగలవాడై బాణములతో కూడిన ఆ ధనస్సును ప్రతిభావంతుడైన వరుణదేవుయొక్క చేతిలో అప్పగించెను. అప్పుడు రాముడు వసిష్ఠునితో కూడి తదితర ఋషులకు అభివాదనమొనర్చి అశ్చర్యపోయిన తండ్రిని చూచి ఇట్లు పలికెను.

జామదగ్న్యే గతో రామః ప్రయాతు చతురంగిణీ |
అయోధ్యాభిముఖీసేనా త్వయానాథేన పాలితా ||
సందిశస్వ మహారాజ సేనాం త్వచ్ఛాసనే స్థితామ్ |
శాసనం కాంక్షతే సేనా చాతకాళిర్జలమ్ యథా ||

స|| జామదగ్న్యః రామః గతః త్వయా నాథేన పాలితా అయోధ్యాభిముఖీ చతురంగిణీ సేనా ప్రయాతు ||హే మహారాజ త్వచ్ఛాసనే స్థితాం సేనాం సందిశస్వ| యథా చాతకాళిః జలమ్ (తథా) సేనా శాసనం కాంక్షతే ||

తా|| "జమదగ్నిపుత్త్రుడగు పరశురాముడు వెళ్ళిపోయెను. మీరు పాలించు అయోధ్యానగరము వేపు చతురంగ సేనలు వెళ్ళవచ్చు. ఓ మహారాజా ! మీ శాసనము కోసము నిలిచియున్న సేనలకి ఆజ్ఞని ఇవ్వుడు. చాతకపక్షులు జలము కొఱకు(వేచియుండునటుల) వలె సేనలు మీ ఆజ్ఞకొఱకు నిరీక్షించుచున్నవి".

రామస్య వచనం శ్రుత్వా రాజా దశరథస్సుతమ్ |
బాహుభ్యాం సంపరిష్వజ్య మూర్ధ్నిచాఘ్రాయ రాఘవమ్ ||
గతో రామ ఇతి శ్రుత్వా హృష్టః ప్రముదితో నృపః |
పునర్జాతం తదా మేనే పుత్రమాత్మానమేవచ ||
చోదయామాస తాం సేనాం జగామాశు తతః పురీమ్ |

స|| రామస్య వచనం శ్రుత్వా దశరథః సుతం బాహుభ్యాం సంపరిష్వజ్య రాఘవం మూర్ధ్ని చ ఆఘ్రాయ ||రామ గతో ఇతి శ్రుత్వా ప్రముదితః హృష్టః నృపః పుత్రం ఆత్మానం ఏవ చ పునః జాతం మేనే ||తతః తాం సేనాం పురీమ్ జగామాశు చోదయామాస ||

తా|| రామునియొక్క ఆ మాటలను విని దశరథుడు తన పుత్రుని బాహువులతో కౌగలించుకొని తలని ఆఘ్రాణించెను. పరశురాముడు వెళ్ళెను అన్న మాటవిని అతి సంతోషముతో అ రాజు తనకు తన పుత్త్రులకు పునర్జన్మ కలిగినట్లు అనుకొనెను. అప్పుడు ఆ సేనలు (అయోధ్యా) నగరమునకు వెళ్ళుటకు ఆజ్ఞాపించెను.

పతాకధ్వజినీం రమ్యాం తూర్యోద్ఘుష్టనినాదితామ్ ||
సిక్త రాజపథాం రమ్యాం ప్రకీర్ణకుసుమోత్కరామ్ |
రాజప్రవేశ సుముఖైః పౌరైర్మంగళవాదిభిః ||
సంపూర్ణామ్ ప్రావిశద్రాజా జనౌఘైః సమలంకృతామ్ |
పౌరైః ప్రత్యుద్గతో దూరం ద్విజైశ్చ పురవాసిభిః ||

స|| పతాక ధ్వజినీం రమ్యాం తూర్యోద్ఘుష్ట నినాదితామ్ ప్రకీర్ణకుసుమోత్కరామ్ రమ్యాం సిక్త రాజపథాం రాజప్రవేశ సుముఖైః పౌరైః మంగళవాదిభిః జనౌఘైః సమలంకృతామ్ సంపూర్ణామ్ రాజా ప్రావిశత్ | పౌరైః పురవాసిభిః ద్విజైః చ దూరం ప్రత్యుద్గతః ||

తా|| ధ్వజపతాకములతో తూర్యవాద్యధ్వనులతో ప్రతిధ్వనించుచున్న కుసుమములచే వెదజల్లబడిన రాజప్రవేశమునకు ఎదురుచూచుచున్న పౌరులతో మంగళవాద్యములతో జన సమ్మూహములతో నిండియున్న రాజమార్గములపై అ మహరాజు ప్రవేశించెను. పౌరులు పురజనులు బ్రాహ్మణులు దూరమునుండి ఏదురుగా వచ్చిరి.

పుత్రైరనుగతః శ్రీమాన్ శ్రీమద్భిశ్చ మహాయశాః |
ప్రవివేశ గృహం రాజా హిమవత్సదృశం పునః ||
ననంద సజనో రాజా గృహే కామై స్సుపూజితః ||

స|| రాజా శ్రీమాన్ మహాయశాః శ్రీమద్భిః పుత్రైః అనుగతః చ హిమవత్సదృశం గృహం పునః ప్రవివేశ | జనః కామే ననంద స రాజా గృహే సుపూజితః ||

తా|| ఆ రాజు మహాయశస్సు గల సకలగుణ సంపన్నులగు పుత్త్రులు అనుసరించుచుండగా హిమవత్సదృశమైన గృహమును ప్రవేశించెను. జనులు కోరికగలవారు సంతసించి ఆరాజును గృహములో పూజించిరి.

కౌశల్యాచ సుమిత్రా చ కైకేయీ చ సుమధ్యమా |
వధూప్రతిగ్రహే యుక్తా యాశ్చాన్యా రాజయోషితః ||
తతస్సీతాం మహాభాగాం ఊర్మిళాచయశస్వినీం |
కుశధ్వజసుతే చోభే జగృహుర్నృపపత్నయః ||

స|| సుమధ్యమా కౌసల్యాచ సుమిత్రా కైకేయీ చ అన్యా రాజయోషితాః చ వధూ ప్రతిగ్రహే యుక్తా || తతః మహాభాగామ్ యశస్వినీమ్ సీతా ఊర్మిళా చ ఉభే కుశధ్వజసుతే నృపత్నయః జగృహుః||

